# కోటయకొండకు

చివరాత్రి దెగ్గిర కొచ్చింది. వాల్తీపెకారం పత్తిపూడి ఆసావుంల పెబ పెల పెలల్మీద తయారైపోతుండది.

మండిగానికి బొంగులుబాతే ఒడ్రంగయ్యలేనా, సీలలు దిగేసే కమ్మరేనా, కొసలు బిగిచ్చే కుమ్మరోరేనా, రంగు కాగితా లంటించే ఆరీరేనా! ఈ రందర్నీ వుసిగొలుపుతా పైపెత్తందారీ సేసే సౌదరయ్యలూ, ఆరేంది యీరేంది, కాత్తెకొర్తవైనా, పత్తిపూడి మొత్తంజనం పెబకాడ యిరగబడి పోతుండారంటే, కోటయకొండ కోటేస్పెర్ల మాత్తెం అనుకోల్చిందే.

"కోటయకొండకు నూ రావంట్రా కోటయ్యా?" అనడిగాడు ఓ పెద్ద సౌదరయ్య, పెబ కాడికొచ్చి సూత్తుండ కోటయ్యను.

"రానంటండి మరీ!" అన్నాడు కోటయ్య యికిలిత్తా.

"పెబ కో కోపు గాత్తావా?"

"కోటయ్య కోపు కాయంది పెబ కదులుద్దంటండీ!"

ఆ నావిదాన కోటయ్య అన్నాడేగాని, పెల్లాం రాం సుబ్బమ్మతో పేసీగుంటదని తెలవక పోలా.

* * *

"చరేగాని రాం సుబ్బమ్మా! నూ మటుకు రావూ కోటయ కొండకూ? తమాశిగ ఎల్లొద్దాం?" అంది పక్కింటి ఎంకమ్మ రాం సుబ్బమ్మతో.

"నే మటుకంటే, వోరో రెల్తుండారేం?"

"చరేలే, యింక నూ నిద్దర్లో వుండట్టుంది! సుక్కమ్మక్క ఒత్తుండే! రాగమ్మత్త ఒత్తుండే! రాగా పోగా మీ ఆయనే వూరికి ముంగలగా బయలెల్తుంటే, ఎవురుమటు కెందుకు పయానంగారూ?"

"ఏందీ! యీనకొండకు బయలెల్లాడా ఏం? చరేలె! ఓసోటికి బయలెల్లడు గనకా, పానీ యాడకు ఎల్లడనుకుంటానికీ! మొదులీ కొండయ్య కదలకబోతే కోటిస్పెరసాం వి ఏవనుకుని బోతాడూ!"

* * *

ఆ ఏటి చివరాత్రి వుసారు ఎవురిమీన గెల్తుండదదంటే, పెహరీలో వుండ నాగారుబొమ్మ గుడెనకాతల, వూల్లో వుండ కాత్తె సుమారైన పిల్లజనాన్ని కలుపుకొని, కోటయకొండకు పెబ గడ్తంట కోటయ్య కొడుకు యీాగ్రాగవులు మీనగా ఎల్తుండ దనాల్చిందే.

"సూద్రా? వుసారంటే యీాగ్రాగావు ల్దేరా, ఔ!" అన్నాడో పిల్లాడు.

"దశ్శరబలు ఎగపదరట్రా మనం పెబను కొండకు నడిపిత్తంటే ఔ" అనింకో పిల్లాదన్నాడు. "వూల్లో ఆసావుఁల పెబ దీనిముంగల బలాదూరు కాదంట్రా!" అన్నాడింకో పిల్లకాయ. "మీ అయ్యకు తెలుసంట్రా నూ కొండకొచ్చేదీ?" అని యీాగ్రాగవుల్నడిగాడు కాత్తె సుమారైనో పిల్లకాయ.

"మీరు పని దబ్బున కానీంద్రా. ఆల్లచంగతి నేసూత్తాగాని ఔ" అన్నాడు వుసార్లో యీాగ్రాగవులు.

"పెబకు మీసాయిట్లో వుండ బద్దలన్నీ యిరుసుక తెత్తినిగందా, తెలుత్తే మొగ్గలేయించదంట్రా నిన్నూ?" అన్నాడో పిల్లకాయ.

"ఆఁ, యిట్టాటివి లచ్చలు సూశా! మీరు సూత్తుండంద్రా! సౌదరమ్మ గారి పొట్టేళ్ళతో మన పెబ కోటస్పెరసావిఁని ముంగల సూడకబోతే!"

'దశ్శరబ శరబ' అని అరిశారు పిల్లజనమంతా ఓపాలిగా.

* * *

"ఏందయ్యా పెట్టెలన్నీ గాలిత్తుండావూ!" కోటయ్య నడిగింది పెల్లాం రాంసుబ్బమ్మ.

"చివరాత్రి వత్తంలేదంటే! ఈడేడో చిలుక్కండవా వుండాలే?"

"చిలుక్కండవా చంగ తట్టుంచు! ఇటు సూడూ? పెబకు పగ్గాలు పడ్తావంటగా?"

"ఆఁ సౌదరమ్మ అడిగారూ! బాగుందే, ఎల్లాల్సొత్తే ఎల్లక్కర్లా?"

"యాడకీ యెల్లేదీ?"

"కొండకు లేవే!"

"కొండకూ? మరింటి కా డోరుంటారూ?"

"ఓరూ? మీరుండారుగా?"

"వూల్లో జనవంతా కొండకు బోతంటే, యీాడెవురుంటారూ? ఎంకమ్మాల్లతో నేనూ పోతుండా."

"పొయ్యావులే! తొక్కిళ్ళుబడి జనం సత్తంటే, ఈ ఆడముటా యాడకో ఎల్లుద్దంట్రా!"

"సాల్లే! మా సోయగంగా బయలెల్తుండావుగాని! పెతి ఏటా ఎల్తుండావుగా? యీపాలి యింటికా దుండ్రాదూ?"

"నాకు తెలవదూ! ఎప్పుడన్నా నీకాడ నలుగుణ్ణ పడందే కొండ కెల్లానంటా?"

"నూ లచ్చ సెప్పుగానీ, యీపాలి నన్ను బోనీ?"

"రాగవులు యింటికాడుంటాళ్లే."

"నూ నాకు ఎంటేం వుండక్కర్లా గదవాఁయిత్తూ!"

"మీ ఆడజనం సేరి ఆడేఁవో ఆడ్డావనుకుండారు కావాఁల్నా, ఎంటుండి నే సూత్తాగా మీ యవారాలేందో!"

"సాల్లే మొగోడివి బయ లెల్లావు! మొదులీ రాగవులేడీ? పొద్దు పొడిసిందనగా బూ దినెల్లాడూ?"

"ఏడీ సిడిపో తెదవా?"

"సాయిట్లో బద్దలన్నీ యిరిగుండై! పెద్ద బొంగు అగుపీటంలా!"

"ఓరి సిత్తకార్తి పచ్చీ! ఏడీ యదవా, నార దీ సెయకా! యాడన్నా పెబలు కద్దంలేదు గందా!"

"వాడేం మాత్తెంలో వుండాడో!"

* * *

చివరాత్రి మాత్తెం దుమ్ము ల్లెగుత్తుండది. కోటయకొండ దారిపొడుగునా, ఓ సిన్న తెర సాపలాంటి సిన్న పొట్టేళ్ళ పెబ, దార్న బోతుండ పెబల్నీ జనాన్నీ దూసుకు పోతుండది గులాఁవులు లెగుపుకుంటా. ఎనక పిల్లజనం వుసారిత్తుంటే పెబకు ముంగల మడిసి గురుతులేకుండా ఒల్లంతా గులాంనిండి, 'శరబ దశ్శరబ' అ నరుత్తా, సేతిలో ఎదురుబెత్తం తిప్పుతా, ఈరుడల్లే ఎల్తుండ దో పిల్ల యిగ్రహం, యీ(రాగవులుకు మల్లే.